నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్
శుక్రవారం / 29 ఆగస్టు / 2025 / పేజీలు 04





# వరద పరిస్థితుల దృష్ట్యా

## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

వర్షపాతం కారణంగా వరద పరిస్థితుల దృష్ట్యా అధికార యంత్రాంగం ప్రజా సంరక్షణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల గోదావరి నది తీరం, మాతా శిశు ఆసుపత్రి పరిసరాలను ఆర్.ఐ. శిరీషతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో వరద పరిస్థితులు ఏర్పడనున్న దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరుగుతున్నందున ప్రజలు ఎవరు అటువైపుగా వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి లోతట్టు, వరద ప్రభావిత



ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 08736- 250501 ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, (మిగితా..2లో )

# వరద ప్రభావిత ప్రాంతాలను

### పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




## పంటలు నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేయాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఆగస్టు 28, సూర్య మేజర్ న్యూస్ :**

భారీ వర్షాల కారణంగా జిల్లాలో పంటలు రైతుల వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా



కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుండి మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 2 రోజులు జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా రైతులు పంటలు కోల్పోయారని, కొన్ని మండలాలలో ప్రతి భారీ వర్షాలు కురిసాయని తెలిపారు. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలు నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని, అర్హులైన ప్రతి రైతు పేరు జాబితాలో ఉండాలని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో అనర్హుల పేర్లు జాబితాలో ఉండకూడదని, క్షేత్రస్థాయిలో వెళ్లి పంటలను అంచనా వేసి నివేదిక సమర్పించాలని తెలిపారు. నివేదికలను ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

### పారిశుధ్యం, మరమ్మత్తు పనులు

# తక్షణమే చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే




# భారీ వర్షాలపై

### అప్రమత్తంగా ఉండాలి.

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడిన కలెక్టర్, అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటకు రాకూడదని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్నవారు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు



తరలించామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 9100577132 ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ప్రాజెక్టులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు లోతట్టు పరిసరాలకు వెళ్లరాదని, మత్స్య కారులు, పశు కాపరులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.లక్ష్మణచందా మండలంలోని మునిపల్లి గ్రామంలో వాగు అవతలి వైపు చిక్కుకుపోయిన శంకర్ అనే పశు వుల కాపరిని ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో సురక్షితంగా రక్షించగలిగామని కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రజలంతా సురక్షితంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు

### భారీ వర్షాల దృష్ట్యా ప్రజల రక్షణ

# దిశగా చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఆగస్టు 28, సూర్య మేజర్ న్యూస్ :**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల రక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీరంలో వరద ఉధృతిని ఎం పి డి సి ఎల్ ఎస్.ఈ. తో కలిసి పరిశీలించి, మాత శిశు ఆసుపత్రిని సందర్శించి ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రా రెడ్డి లతో కలిసి గర్భిణులు, పిల్లల సంరక్షణకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరద నీరు గోదావరి నదిలో ఉధృతంగా ప్రవహిస్తుందని తెలిపారు. పైన కురిసిన వర్షాల కారణంగా ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టు నుండి 3 లక్షల క్యూసెక్కుల వరద నీరు, కడెం ప్రాజెక్టు నుండి 50 వేల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి ఇన్ ఫ్లో పెరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో నదీ తీరం సమీపంలో ఉన్న మాతా శిశు ఆసుపత్రి నుండి గర్భిణులు, పిల్లలను ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రభుత్వ ఆసుపత్రి,



ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించి వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రికవర్ అయిన వారిని వారి అభిప్రాయం మేరకు డిశ్చార్జ్ చేయడం, వేరే ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని, ప్రసవానికి సమీపంలో ఉన్న గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. 3, 4 రోజులలో వర్షం లేకపోతే నీరు తగ్గిపోతుందని, ప్రతి సంవత్సరం ప్రజల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మాత శిశు ఆసుపత్రిలో 139 మంది గర్భిణీలు, పసిపిల్లలు వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. జిల్లాలోని జన్నారం, దండేపల్లి, భీమిని, తాండూర్, కోటపల్లి మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయిందని, ఆయా మండలాలలో లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగింది తెలిపారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నదుల వద్దకు ఎవరు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళ భవన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరద పరిస్థితుల దృష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

అత్యవసర సేవల నిమిత్తం పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఆసుపత్రికి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని, వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ మండలం పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటి వివరాలను ఎల్లంపల్లి డి.ఈ.ఎ.ఈ. లను అడిగి తెలుసుకున్నారు. వరద నీటి ఇన్ ఫ్లో అధికంగా



ఉన్నందున అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని తెలిపారు. అత్యవసర చర్యల కొరకు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. ముల్కల్ల లోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం, మరమ్మత్తు పనులు తక్షణమే చేపట్టాలి
## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఆగస్టు 28, సూర్య మేజర్ న్యూస్ :**

భారీ వర్షాల నేపథ్యంలో పారిశుధ్యం, అత్యవసర మరమ్మత్తు పనులను తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని రెబ్బెన మండలం ఎన్.టి.ఆర్. కాలనీని తహసిల్దార్ సూర్యప్రకాష్ తో కలిసి సందర్శించి వర్షం కురిసినప్పుడు వరద నీరు కాలనీలోకి చేరుతున్న ప్రదేశాలను, వరద పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షం కురిసినప్పుడు కాలనీలో నిర్మించిన మురుగు కాలువలలో ఇలాంటి కూడిక లేకుండా శుభ్రపరచాలని, ఎక్కడ మరమ్మత్తు పనులు చేపడితే కాలనీలోకి వరద నీరు రాకుండా ఉంటుందో గుర్తించి అత్యవసరంగా పనులు చేపట్టాలని తెలిపారు. కాలనీ వాసులతో మాట్లాడుతూ కాలనీలో వరద నీటి సమస్య తీరేందుకు చేపట్టవలసిన పనులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వట్టి వాగు డి - కాలువ వద్ద కూడిక తీయించాలని నీటిపారుదల శాఖ అధికారికి సూచించారు. కాలనీలో అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని, అవసరమైన నిధులు కేటాయించడం జరుగుతుందని అనంతరం స్థానిక ఏర్పాటు చేసిన వినాయకున్ని పూజించారు ఈ కార్యక్రమంలో రెబ్బన తాసిల్దార్ సూర్యప్రకాష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,ఆగస్టు28,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలోని పలు వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం



పరిశీలించారు. శాంతినగర్ చౌరస్తా, సోఫీనగర్, తిరుమల టాకీస్ పరిసరాల్లో పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్, స్థానికులతో మాట్లాడారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. వర్షాల కారణంగా ఇబ్బందులు తలెత్తితే వెంటనే కలెక్టర్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132కి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలను పెంపొందించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలను పెంపొందించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, నాణ్యత సమన్వయకర్తలతో కలిసి మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులతో ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్య పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు పాటించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో విద్యుత్, త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరి గోడలు ఇతర పూర్తి సదుపాయాలు కల్పించాలని, ప్రతి విద్యార్థికి సరైన విద్యా వసతులు ఉండేలా



పర్యవేక్షించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పాటించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని, అవసరమైన క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు అందించిన డైరీలో రోజువారీగా వివరాలతో నవీకరించాలని తెలిపారు. విద్యార్థుల ప్రగతి, ప్రతిభ ఆధారంగా పాఠశాలల పని తీరు అంచనా వేయవచ్చని తెలిపారు. మండల విద్యాధికారులు వారి పరిధిలోని పాఠశాలలను సందర్శించాలని, విద్యార్థుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల సమయపాలన, పాఠశాల వ్యవస్థల నిర్వహణ అంశాలను పర్యవేక్షించాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి నూతన విధానాలు, ప్రత్యేక పథకాలు అమలు చేయడం ద్వారా అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించవచ్చని తెలిపారు. వచ్చే కొద్ది నెలలలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల చదువు పట్ల మెరుగైన ఫలితాలు సాధించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



### వరద ప్రభావిత ప్రాంతాలను
# పరిశీలించిన
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ ఆగస్ట్, 28 మేజర్ సూర్య న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు దృష్టే ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు గల హరి ఓం నగర్ ప్రాంతానికి వెళ్లే రోడ్డు తగ్గిపోవడంతో సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు అత్యవసర సమయంలో తప్ప బయటకు రాకూడదని సూచించారు. రోడ్డు కల్వర్టుల పైనుండి ప్రవహించే సందర్భంలో వాటిని దాటకుండా ఉండాలని, వేరే మార్గాలను ఉపయోగించి పట్టణానికి చేరుకోవాలని సూచించారు. ప్రజలు దాటకుండా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. వరద ఉధృతి పూర్తి అయ్యేంతవరకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మావల సీఐ కర్ర స్వామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లి - రేచిని ల మధ్య
# రైల్ స్పీడ్ టెస్ట్ పరిశీలన
### - కమీషన్ ఆఫ్ రైల్వే సేఫ్టీ మాధవి లత.
### - రేపటి నుండి 3వ లైన్ లో రైళ్ల రాక పోకలకు గ్రీన్ సిగ్నల్.

**బెల్లంపల్లి, ఆగస్టు 28, సూర్య మేజర్ న్యూస్:**

తాండూర్ మండలం రేచిని నుంచి బెల్లంపల్లి వరకు 3వ రైల్వే లైన్, విద్యుదీకరణ పనులు 10 కిలో మీటర్ల మేర పూర్తియ్యాయి. దీంతో గురువారం రైల్వే శాఖ కమిషన్ ఆఫ్ రైల్వే సేఫ్టీ మాధవి లత ఈ ట్రాక్ లైన్ లో గంటకు 135 స్పీడ్ తో వెళుతున్న రైలు స్పీడ్ టెస్ట్‌ను పరిశీలించారు. ప్రత్యేక రైలులో సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం బెల్లంపల్లి రైల్వే స్టేషన్ కు ఆమె చేరుకున్నారు. దాదాపు 2 గంటలకు పైగా పలు విభాగాలను పరిశీలించారు.



రైల్వే ట్రాలీ లో ట్రాక్ లైన్ పై ఆమె బెల్లంపల్లి నుంచి రేచిని వరకు 10 కిలో మీటర్ల మేర ప్రయాణించి రైలు పట్టాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బెల్లంపల్లి నుంచి రేచిని వరకు రైళ్లు నడిపించాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రేచిని నుంచి సిర్పూర్ కాగజ్ నగర్ బీబ్రా బ్రిడ్జి నిర్మాణ పనులు వేగ వంతం చేయాలని, ట్రాక్ లైన్ పనులు అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలని అధికారులకు సూసించారు. ఇటు బెల్లంపల్లి కల్వరీచర్చి నుంచి మందమర్రి వరకు 3వ రైల్వే లైన్ పనులు వేగ వంతం చేయాలని, రేచిని నుంచి బీబ్రా బ్రిడ్జ్ తో పాటు 3వ రైల్వే లైన్ పనులు పూర్తి కావాల్సి ఉందని ఆ పనులు ఈ ఏడాది డిసెంబర్ లోగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఈ రైల్వే లైన్ పనులు పూర్తయితే మహారాష్ట్రలోని బల్లార్ష నుంచి కాజీపేట వరకు రైళ్లు నడుస్తాయన్నారు. ఆతర్వాత ఆమె డిప్యూటీ స్టేషన్ మాస్టర్ గదిని పరిశీలించి డిజిటల్ సిగ్నల్ సిస్టమ్ ను పరిశీలించారు. యార్డ్ ఆఫీస్ ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రెడ్డి రైల్వే చీఫ్ ఇంజనీర్ భూక్య, ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీర్ సి ఎస్ రెడ్డి చీఫ్ ఇంజనీర్ సిగ్నల్స్ గుణేశ్వర్, డిప్యూటీ సి ఈ భార్గవ్ కృష్ణ సజ్జ, 3వ ట్రాక్ లైన్ ఏ డీ ఈ ఎన్ ద్రోణాచారి, ఎస్ ఎస్ ఈ పి వే బి నరేష్,ఎస్ ఎస్ ఈ వర్క్స్ ఓం ప్రకాష్, ఎస్ ఎస్ ఈ వర్క్స్ రోహిత్ రంజన్, డిప్యూటీ సీఈ సిగ్నల్స్ సుమీత్ మిట్టల్, డిప్యూటీ సీ ఈ ప్రసాదరావు, ఎస్ ఎస్ ఈ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ పత్రాలతో ఓటు హక్కును మార్చిడి చేసిన వ్యక్తుల అరెస్టు



**ఇచ్చోడ,ఆగస్టు28, సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కథం వనిత ,కదం సుభాష్ ,అడగం బి గ్రామం నుండి వారి ప్రమేయం లేకుండా వారి యొక్క ఓట్లు ఇచ్చోడ గ్రామ పంచాయతీకి బదిలీ అయ్యాయి అని ఇచ్చోడ మండల తహసిల్దార్ సత్యనారాయణరావు దరఖాస్తు మేరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో ఫోర్జరీ సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ బి. రాజు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.అయితే విచారణలో భాగంగా మంగళవారం నిందితులను పట్టుకొని విచారించగా వారు కదం విశాల్, సిందే అచ్యుత్,కదం ధనరాజ్ నకిలీ రెసిడెన్షియల్ సర్టిఫికెట్ తయారుచేసి ఎలక్ట్రోరల్ పోర్టల్‌లో ఫారం 8లో అప్లయ్ చేసి రెవెన్యూ అధికారుల సహాయంతో ఓటు హక్కు అడగాం – బి గ్రామం నుండి ఇచ్చోడ గ్రామంకు మార్చడం జరిగింది. ఇందుకు సహకరించిన ఇచ్చోడ రెవిన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్‌ను నిందితుడుగా చేర్చడం జరిగింది. ప్రాథమిక విచారణ అనంతరం లికదం విశాల్, సిందే అచ్యుత్, కదం ధనరాజ్, రెవిన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్ లను రిమాండ్‌కు గురువారం తరలించడం జరిగినది.దర్యాప్తు కొనసాగుతున్నది విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలువుతామనీ సి ఐ తెలిపారు.

## దంచి కొట్టిన వాన

### - రోడ్డులన్నీ జలమయం
### - పంట పొలాల్లో చేరిన వరద నీరు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

గురువారం తెల్లవారుజామున నుండి ఖానాపూర్ పట్టణంతో పాటు మండలంలో వర్షం దంచి కొట్టింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పడిన భారీ వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. పట్టణంలోని పలు వార్డులలో డ్రైనేజీలు ఉప్పొంగి ప్రవహించాయి. మరోవైపు తర్లపాడ్ గ్రామంనుండి ఖానాపూర్ వచ్చే దారిలో చెరువును తలపించేలా వరద నీరు రోడ్డుపై ప్రవహించింది. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ మరియు సిబ్బంది తగిన చర్యలు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది కాకుండా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా వర్షం కారణంగా పారిశుద్ధ్య పనులు ఎక్కడికి అక్కడే తాత్కాలికంగా నిలిచిపోయాయి. అసలే విష జ్వరాలు విజృంభిస్తున్న తరుణంలో వర్షం కారణంగా శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. పట్టణంలోని కొన్ని ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులను భారీ వర్షాల నేపథ్యంలో రాకపోకలకు ఇబ్బందిగా ఉండటంతో, విద్యార్థులను ఇళ్లకు పంపించారు.



### నిండుగా ప్రవహిస్తున్న గోదావరి

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నుండి నీటిని బయటకు వదిలే సరికి మండలంలోని మేడంపల్లి గ్రామంలోని సదర్మాట్ ప్రాజెక్ట్ నిండు కుండల ప్రవహించింది. అదే విధంగా ఖానాపూర్ గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో ప్రజలు ఎవరు అటుగా వెళ్లకుండా మున్సిపల్, పోలీసు అధికారులు తగిన చర్యలు చేపట్టారు. రైతుల పంటలు ఎవరివైన కోతకు గురైన, ఇసుక పెట్టడం లాంటివి ఏమైనా జరిగితే వెంటనే సమాచారం అందించాలని మండల వ్యవసాయ విస్తరణాధికారి తెలిపారు.

# జిల్లాలోని సమృద్ధిగా యూరియా, ఎరువుల నిల్వలు

## - జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు


**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో వ్యవసాయ సాగుకు సరిపడా యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు ఒక ప్రకటనలో తెలిపారు. రిటైలర్లో బెల్లంపల్లి మండలంలో 17.32 మెట్రిక్ టన్నుల యూరియా, 34.25 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 1.65 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 174.3 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 30.85 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 258.37 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భీమారం మండలంలో 33,525 మెట్రిక్ టన్నుల యూరియా, 31.05 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 18.75 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 110.85 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 12.6 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 206.825 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉ న్నాయని తెలిపారు. భీమిని మండలంలో 10.935 మెట్రిక్ టన్నుల యూరియా, 1 మెట్రిక్ టన్ను ఎం.ఓ.పి., 72.85 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ మొత్తంగా 84.785 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చెన్నూర్ మండలంలో 41.92 మెట్రిక్ టన్నుల యూరియా, 148.8 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 62.7 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 710.15 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 87.75 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 1051.32 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దండేపల్లి మండలంలో 42.435 మెట్రిక్ టన్నుల యూరియా, 33.55 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 58.2 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 275.4 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 35.4 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 444.985 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హాజీపూర్ మండలంలో 20.295 మెట్రిక్ టన్నుల యూరియా, 10.05 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 30.45 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 115.375 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 12.5 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 188.67 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉ న్నాయని తెలిపారు. జైపూర్ మండలంలో 3.7 మెట్రిక్ టన్నుల యూరియా, 54.65 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 80.65 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 227.325 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 39.8 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 406.125 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జన్నారం మండలంలో 42.55 మెట్రిక్ టన్నుల యూరియా, 26 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 10.8 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 101.4 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 33.3 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 213.755 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కన్నెపల్లి మండలంలో 0.135 మెట్రిక్ టన్నుల యూరియా, 8.4 మెట్రిక్ టన్ను డి.ఎ.పి., 6.9 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 274.95 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 0.5 మెట్రిక్ టన్ను ఎస్.ఎస్.పి. మొత్తంగా 290.885 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉ న్నాయని తెలిపారు. కాసిపేట మండలంలో 10.845 మెట్రిక్ టన్నుల యూరియా, 30.75 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 0.55 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 116.7 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 2 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 160.845 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కోటపల్లి మండలంలో 12.78 మెట్రిక్ టన్నుల యూరియా, 24.9 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 14.9 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 174 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ మొత్తంగా 226.58 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. లక్షెట్టిపేట మండలంలో 53.82 మెట్రిక్ టన్నుల యూరియా, 11.3 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 47.3 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 409.125 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 71.4 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 590.945 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మంచిర్యాల మండలంలో 44.325 మెట్రిక్ టన్నుల యూరియా, 20.65 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 12 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 89.65 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 7.1 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 173.725 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మందమర్రి మండలంలో 9.945 మెట్రిక్ టన్నుల యూరియా, 13.6 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 10.15 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 94.75 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 7.15 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 135.595 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నస్పూర్ మండలంలో 15.345 మెట్రిక్ టన్నుల యూరియా, 4.3 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 2.15 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 6.2 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 6.4 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 34.395 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నెన్నెల మండలంలో 13.275 మెట్రిక్ టన్నుల యూరియా, 36.15 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 13.55 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 286.1 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 5 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 354.075 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తాండూర్ మండలంలో 1.035 మెట్రిక్ టన్నుల యూరియా, 49.2 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 2.75 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 264 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 13.7 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి. మొత్తంగా 330.685 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వేమనపల్లి మండలంలో 17.46 మెట్రిక్ టన్నుల యూరియా, 30.25 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 8.1 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 121.95 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ మొత్తంగా 177.76 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రిటైలర్ మొత్తం 391.35 మెట్రిక్ టన్నుల యూరియా, 567.85 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 382.55 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 3625.075 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 365.5 ఎస్.ఎస్.పి. మొత్తంగా 5332.325 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హోల్సేల్లో 12.69 మెట్రిక్ టన్నుల యూరియా, 50 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 389. 7 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 347.6 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 48.5 ఎస్.ఎస్.పి. మొత్తంగా 849.49 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మార్క్‌ఫెడ్ బఫర్లో 330. 995 మెట్రిక్ టన్నుల యూరియా, 124.35 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 93.35 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ మొత్తంగా 548.695 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కమీషనర్ రిజర్వ్ పూల్లో 300 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉ ందని తెలిపారు. జిల్లాలో మొత్తంగా 1035.035 మెట్రిక్ టన్నుల యూరియా, 742.2 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 772.25 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 4066.025 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 414 ఎస్.ఎస్.పి. మొత్తంగా 7029.51 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉందని తెలిపారు.

## మార్గమధ్యలో పాస్పోర్ట్ కోల్పోయిన యువకుడు

**కడెం,ఆగస్టు 28,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన గురిజల రాజు తన పాస్పోర్ట్ ను బస్ లో ప్రయాణిస్తుండగా కోల్పోయాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఏప్రిల్ 25 వ తారీకు రోజున గురిజల రాజు తన పని నిమిత్తం ఇంటి నుండి బయలుదేరి వెళ్ళి మెట్పల్లి పట్టణం నుండి ముంబయికి బస్ లో వెళుతున్న సమయంలో మార్గమధ్యలో తన బి8806442 నెంబర్ గల ఒరిజినల్ పాస్పోర్ట్ కోల్పోవడం జరిగింది అని అన్నాడు. పాస్పోర్ట్ కోల్పోయిన అనంతరం ఆనాటి నుండి నేటి వరకు ఎంత వెతికిన దొరకలేదు అని అన్నాడు. సోషల్ మీడియా తదితర వాటిలో ప్రసారం చేసిన కూడా కోల్పోయిన పాస్పోర్ట్ దొరకడం లేదు అని బాధ పడ్డాడు. పాస్పోర్ట్ అధికారులు స్పందించి మరల కొత్త పాస్పోర్ట్ ఇప్పించగలరు అని గురజాల రాజు అధికారులను కోరుతున్నాడు.



## సమీక్షా సమావేశంలో అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

**జన్నారం, ఆగస్ట్ 28, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో మండల అధికారులపై ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే గ్రామాల్లో తిరగకుండా ఏం చేస్తున్నారని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోబోరని స్పష్టం చేశారు. ఈ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి తానే ఉన్నానని, మంజూరైన పనులను చేయించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని పలువురు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటీడీఏ, పంచాయతీ రాజ్, విద్యుత్తు సమస్యల పైననే ప్రత్యేక దృష్టి సారించారు. జన్నారం మండల కేంద్రంలో ఇండ్లపై విద్యుత్తు వైర్లు తొలగించడానికి ప్రపోజల్స్ పెట్టాలని అనేకసార్లు చెప్పినప్పటికీ ఎందుకు నిర్లక్ష్యం వహించారని ట్రాన్స్ కో ఏఈ లచ్చన్నను తీవ్రంగా మందలించారు. మీ మీద అనేక ఫిర్యాదులు ఉన్నాయని, చీటికిమాటికి విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని, అలా ఎందుకు జరుగుతుందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇకముందు అలా జరిగితే చూస్తూ ఊరుకోనని అన్నారు. అదేవిధంగా పంచాయతీరాజ్, ఐటీడీఏ ద్వారా జరిగే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కురిసిన వర్షాలతో జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదికలు పంపాలని వ్యవసాయ అధికారి, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ముందుగా ఈనెల 27న కురిసిన వర్షంతో ముంపుకు గురైన గ్రామాలైన తిమ్మాపూర్, రాంపూర్, చింతగూడ లను సందర్శించారు. సమీక్ష సమావేశానికి డుమ్మా కొట్టిన ఆర్ అండ్ బి అధికారిని ఫోనులో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఐటిడిఏ డిటిడబ్ల్యుఓ జనార్దన్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పొనకల్ సింగిల్ విండో చైర్మన్ అల్లం రవి, పంచాయతీరాజ్ డిఇ సుబ్బారెడ్డి, వ్యవసాయాధికారిని సంగీత, ఎస్సై గొల్లపల్లి అనూష, ఎంఈఓ విజయ్ కుమార్, ఇరిగేషన్ డిఈ వెంకటేశం, ఈజీఎస్ ఏపీవో రవీందర్, ఎంపీఓ జలంధర్, అదనపు వైద్యురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రువరద పరిస్థితులలో ప్రజా సంరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 28 సూర్య మేజర్ న్యూస్ :**

భారీ వర్షాలనే నేపథ్యంలో ఏర్పడనున్న వరద పరిస్థితులలో ప్రజల సంరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని కెరమెరి మండలం మెటపిప్రి, సంగవి గ్రామాలను సందర్శించి వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితుల నేపథ్యంలో ప్రజల సంరక్షణ కొరకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని, వరదలు తగ్గేంతవరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజల రక్షణ కోసం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 8500844365 నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర సహాయం, సమాచారం కోసం సంప్రదించవచ్చని తెలిపారు. గ్రామాలలో



పారిశుద్ధ్య పనులు, రహదారి మరమ్మతులు, ఇతర సహాయక చర్యలు వేగవంతంగా చేపట్టాలని, అత్యవసర పరిస్థితులలో రక్షణ స్పందించడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో వరదనీటితో నిండిన కల్వర్టులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదు

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ స్పష్టం చేశారు. గురువారం రాత్రి ఆయన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా పట్టణంలోని బోయవాడలో పర్యటించి, వర్షపు నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలతో మాట్లాడారు. ఇండ్లలోకి నీరు చేరిన కుటుంబాలకు తక్షణ సహాయం అందజేస్తామని, వరద నీటిలో బియ్యం నానిపోవడంతో వారికి బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల చౌరస్తా, విశ్వనాథ్‌పేట్, శాంతినగర్ సమీపంలో దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడిన ప్రత్యేక అధికారి, భవిష్యత్తులో వరద సమస్యలు రాకుండా శాశ్వత చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అంతకుముందు అటవీ శాఖ అతిథి గృహంలో ప్రత్యేక అధికారి హరికిరణ్‌కు కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లాలో వర్షపాతం వివరాలు, వరద పరిస్థితులు, నష్ట



నివారణకు తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ ప్రత్యేక అధికారికి వివరించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద నీరు

### - 8 గేట్లు ఎత్తి నీటిని గోదావరిలోకి విడుదల

**కడెం సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగ గత 3 రోజులుగ కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంధని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. దీంతో అప్రమత్తమైన కడెం ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టు ఎనిమిది వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నరు. ఇన్ ఫ్లోగా ప్రాజెక్టు లోకి 66,605 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు వరద గేట్లు ఎత్తి అవుట్ ఫ్లోగా 62116 క్యూసెక్కుల నీటిని దిగవనున్న గోదావరిలోకి అధికారులు వదులుతున్నారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు 4.699 టీఎంసీలు కాగ ప్రస్తుత నీటి మట్టం 696.025 అడుగులు 3.782 టీఎంసీలలో ప్రాజెక్టు నీటి



సామర్థ్యం కొనసాగుతుంది. కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రవాహ ప్రాంతాలకు ఎవరు కూడా వెళ్లకూడదని అధికారులు సూచిస్తున్నారు.

# కుండపోత వర్షంతో జలమయమైన గ్రామాలు

**జన్నారం, ఆగస్ట్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో మండలం లోని గ్రామాలు జలమయమయ్యాయి. పొనకల్ మేజర్ పంచాయతీలు ప్రధాన రోడ్లపై రెండు ఫీట్ల ఎత్తుతో వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శ్రీలంక కాలనీ వాసులు మాత్రం ఇంట్లో నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఏ దారి చూసిన వరద నీరు కనిపించడంతో ఇంటికే పరిమితమయ్యారు. రాంనగర్ కాలనీలో సైతం రామాలయం ముందు రహదారిపై వరద నీరు ప్రవహించడంతో కాలనీవాసులు రోడ్డు కు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా పొనకల్ నుండి ధర్మారం వెళ్లే రహదారిపై వాగును తలపించేలా నీరు ప్రవహించడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. అంతేకాకుండా చింతగూడ, రాంపూర్, తిమ్మాపూర్ తదితర కాలనీలలో వరద నీరు నిలిచిపోవడంతో నడిచిపోవడానికి ఇబ్బందులు పడ్డారు. మండల కేంద్రమైన జన్నారంలో గోదావరిలో ప్రవహించే నీరు లాగా పారుతుండడంతో ప్రజలు



"ఇదేంటిరో బాపు" అంటూ చర్చించుకున్నారు. గురువారం సమయంలో మధ్యాహ్నం సమయంలో వర్షం తగ్గు ముఖం పట్టడంతో ఈ ప్రాంతాలను ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష, పొనకల్ కార్యదర్శి రేగొండ రాహుల్ లు పర్యవేక్షించారు. కాలనీలలో నిలిచిన వరద నీటిని కాళీ చేయించే విధంగా చర్యలు తీసుకున్నారు.

# అంజనీ పుత్ర ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**మంచిర్యాల, 28 ఆగష్టు, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో అంజనీపుత్ర సంస్థ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులలో భాగంగా ప్రధమ గణనాధుడికి అంజనీపుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవితో కలిసి గురువారం



ఘనంగా పూజలు నిర్వహించారు. నవరాత్రులలో మొదటి రోజున అనేక రకాల రుచికరమైన వంట పదార్థాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్న వితరణ కార్యక్రమంలో సుమారు 2000 వేల మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెళ్ళ అన్న దానం శ్రేష్టమని అన్నారు. సామాజిక కార్యక్రమాలలో అంజనీ పుత్ర సంస్థ ఎల్లప్పుడూ ముందు బాటలో ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేనీ కిషన్, కాసర్ల సదాందం, డైరెక్టర్ లు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం

### - తగిన ఏర్పాట్లు చేసిన మండల అధికారులు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

భారీ వర్షాల కారణంగా ఖానాపూర్ మండలంలోని తర్లపాడ్ గ్రామపంచాయతీలో ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరడంతో ఆ కుటుంబీకులను మండల అధికారులు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు సురక్షితంగా చేర్చి, వారికి అన్ని రకాల నిత్యావసర సరుకులు అందించారు. గ్రామ పంచాయతీ అధికారి మరియు




కారోబార్ , డీలర్ సహాయంతో వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు వారిని అక్కడే ఉండేలాగా ఏర్పాటు చేశారు. అనంతరం పాత తర్లపాడ్ గ్రామ ప్రధాన రోడ్డుపై వరద నీరు వచ్చి రాకపోకలు ఇబ్బందికరంగా ఉండడంతో, అక్కడ తగిన ఏర్పాట్లు చేశారు. అనంతరం మండలంలోని సుర్జాపూర్, బావాపూర్ గ్రామాలలో వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను మండల అధికారులు పరిశీలించారు. అనంతరం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ గేట్లు విడిచినందున సదర్మాట్ ప్రాజెక్ట్ వద్ద పరిస్థితిని పరిశీలించారు. తదనంతరం మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటరు లిస్ట్ ను నోటీస్ బోర్డు పై ఏర్పాటు చేశారు. వేరు వేరుగా జరిగిన కార్యక్రమలలో మండల ప్రత్యేక అధికారి సిపిఒ జీవరత్నం, ఎంపిడిఓ చిక్యాల రత్నాకర్, ఎమ్మార్వో సుజాత, అధికారులు సూర్యతేజ, సురేందర్, రిజ్వన, సురేష్, స్రవంతి, గంగాదేవి, తదితరులు ఉన్నారు.

